RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 110 | మే 15 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 110 | May 15 Fryday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


మొత్తం ధాన్యం కొంటాం: మంత్రి పొంగులేటీ 2

## దేశ వ్యాప్తంగా మూడోదశ సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' మూడవ దశను చేపట్టాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలతో సహా మొత్తం 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల వివరాల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్ మినహా మిగిలిన అన్ని ప్రాంతాలు ఈ సవరణ పరిధిలోకి వస్తాయని ఈసీ స్పష్టం చేసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్,

➤ మిగతా 2వ పేజిలో..



## ఢిల్లీలో మరోఘోరం

**ఢిల్లీ జనసంఘర్షణ**

దేశ రాజధాని ఢిల్లీలో మానవత్వాన్ని మంటగలిపే మరో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గతంలో జరిగిన నిర్భయ ఉదంతాన్ని తలపించేలా ఒక వివాహితపై బస్సు డ్రైవర్ మరియు కండక్టర్ అమానవీయంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె పీతమ్‌పురా నివాసి అని, మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పని చేస్తూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటోంది. సోమవారం రాత్రి విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తుండగా, సరస్వతీ విహార్ సమీపంలో ఒక స్లీపర్ బస్సు ఆమె వద్దకు వచ్చి ఆగింది. బస్సు ద్వారం వద్ద ఉన్న వ్యక్తి తొలుత సమయం ఎంత అని అడిగి, ఆపై ఆమెను బలవంతంగా వాహనం లోపలికి లాక్కెళ్లాడు. అనంతరం

➤ మిగతా 2వ పేజిలో..

## ఫార్ములా-ఈ రేస్ కేసు మరోమారు తెరపైకి

విచారణకు రావాలని కేటీఆర్‌కు నోటీసులు



**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణలో గతంలో సంచలనం సృష్టించిన ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసులో అక్రమాలు జరిగాయన్న అభియోగాలపై దర్యాప్తు చేస్తున్న ఏసీబీ ప్రత్యేక కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులకు కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఈ పరిణామంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు సుమారు రూ. 55 కోట్ల నిధులను మళ్లించినట్లు ఏసీబీ తన అభియోగపత్రంలో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ1 (ఆ1)గా చేర్చగా, అప్పటి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏ2గా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావును

➤ మిగతా 2వ పేజిలో..

## నీట్ రద్దు మోడీ వైఫల్యం

### తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సీఎం



**హైదరాబాద్ జనసంఘర్షణ**

నీట్-యూజీ 2026 పరీక్ష రద్దు మరియు పేపర్ లీకేజీ ఆరోపణల నేపథ్యంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని "నిరంకుశమైనది"గా అభివర్ణించిన ఆయన, ఈ పరిణామం దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంలో మోదీ హయాంలో దేశవ్యాప్తంగా సుమారు 93 పేపర్లు లీక్ అయ్యాయని, ఇది వ్యవస్థాగత వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

నీట్ రద్దు వల్ల దేశవ్యాప్తంగా సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతో మంది తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆభరణాలు అమ్మి తమ పిల్లలను ఈ పరీక్షకు సిద్ధం చేశారని, వారి ఆశలను కేంద్రం గల్లంతు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీకేజీలకు అడ్డాగా మారాయని, గుజరాత్‌లో 14, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ఇలాంటి కుంభకోణాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రాన్ని ప్రస్తావిస్తూ.. 2024లో కేవలం ఎనిమిది వారాల వ్యవధిలోనే నీట్-యూజీ, యూజీసీ-నెట్, సీఎస్ఐఆర్-నెట్

➤ మిగతా 2వ పేజిలో..

## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే చాన్స్

**విశాఖపట్నం జనసంఘర్షణ**


బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో వాతావరణం వేగంగా మారుతోంది. నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉన్న ఈ అల్పపీడనం ప్రస్తుతం తీవ్ర అల్పపీడనంగా బలపడిందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీనికి తోడు సముద్ర మట్టానికి సుమారు 5.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతుండటంతో రానున్న రెండు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమతో పాటు యానాం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు నైరుతి రుతుపవనాల రాకకు గమనం అనుకూలంగా ఉండటంతో, ఈ నెల

➤ మిగతా 2వ పేజిలో..



## కేరళ సీఎంగా వీడిసతీషన్

### ఉత్కంఠకు తెర



**తిరువనంతపురం జనసంఘర్షణ**

కేరళ తదుపరి ముఖ్యమంత్రి ఎంపికపై గత కొద్దిరోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు కాంగ్రెస్ అధిష్ఠానం తెరదించింది. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా వి.డి. సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ పదవి కోసం కె.సి. వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల వంటి హేమాహేమీల పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ, పది రోజుల సుదీర్ఘ కసరత్తు అనంతరం అధిష్ఠానం సతీశన్ వైపే మొగ్గు చూపింది. ఇటీవలే జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని

➤ మిగతా 2వ పేజిలో..

## పీజీ కోర్సుల్లో ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష

**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వివిధ వర్సిటీల ఉపకులపతులు కలిసి ఈ వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది సీపీగెట్ నిర్వహణ బాధ్యతను కాకతీయ విశ్వవిద్యాలయం తీసుకుందని ఆ వర్సిటీ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని ఏడు ప్రధాన విశ్వవిద్యాలయాలతో పాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లోని పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్లను భర్తీ

➤ మిగతా 2వ పేజిలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
15 శుక్రవారం, మే 2026

# నీట్ రద్దు మోడీ వైఫల్యం

**మొదటిపేజీ తరువాయి..** వంటి నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దు కావడం గమనార్హమన్నారు. 2024 ఫిబ్రవరిలో పేపర్ లీకేజీల నివారణకు చట్టం తెచ్చినా, దాన్ని నోటిఫై చేయడంలో కేంద్రం జాప్యం చేసిందని విమర్శించారు. అయితే, తెలంగాణ విద్యార్థులు ఎవరూ అధైర్యపడొద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి మరియు వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు.

# ఫార్ములా-ఈ రేస్ కేసు మరోమారు తెరపైకి

**మొదటిపేజీ తరువాయి..** ఏ4గా మరియు ఎఫ్ఈఓ (ఫ్రీజూ) సంస్థను ఏ5గా పేర్కొన్నారు. ముందస్తు అనుమతులు లేకుండానే హెచ్ఎండీఏ ఖాతా నుండి ఇంత భారీ మొత్తాన్ని విదేశీ సంస్థకు ఎలా బదిలీ చేశారన్న అంశంపై ఇప్పటికే అధికారులు లోతైన దర్యాప్తు జరిపారు. గతంలోనే కేటీఆర్ సహా ఇతర నిందితులను అధికారులు ప్రశ్నించినప్పటికీ, తాజాగా ఏసీబీ కోర్టు ఈ కేసును విచారణకు స్వీకరించి సమన్లు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. జూలై 31న కోర్టులో జరగబోయే విచారణపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.

# పీజీ కోర్సుల్లో ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష

**మొదటిపేజీ తరువాయి..** చేయనున్నారు. అయితే, గతంలో సీపీగెట్ ద్వారా భర్తీ చేసిన ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులను ఈసారి 'దోస్త్' పరిధిలోకి మార్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు మే 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ ఆచార్య రాజేందర్ తెలిపారు. మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించనుండగా, ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా

# దేశ వ్యాప్తంగా మూడోదశ సర్ ప్రక్రియ

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలతో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా వంటి ప్రధాన రాష్ట్రాలు మరియు దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్ వంటి కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ భారీ ఆపరేషన్‌లో దాదాపు 3.94 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు (బీూలు), అలాగే రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది ఏజెంట్లు (బీూలు) భాగస్వాములు కానున్నారు. వీరంతా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి సుమారు 36.73 కోట్ల మంది ఓటర్ల సమాచారాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని ఎన్నికల సంఘం వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం, మే 30న ప్రారంభమయ్యే ఈ మూడవ దశ ప్రక్రియ అక్టోబర్ 14 వరకు కొనసాగుతుంది. ఈ క్రమంలోనే జూలై 5 నుంచి అక్టోబర్ 21 మధ్య కాలంలో ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించనున్నట్లు ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఢిల్లీలో మరోఘోరం

**మొదటిపేజీ తరువాయి..** బస్సును నాంగ్లోయి ప్రాంతానికి తరలించి, అక్కడ డ్రైవర్ మరియు కండక్టర్ కలిసి ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈ పాశవిక ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, అధికారులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకుని విచారణ వేగవంతం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే చాన్స్

**మొదటిపేజీ తరువాయి..** 16వ తేదీ నాటికి ఇవి అండమాన్ నికోబార్ దీవులతో పాటు దక్షిణ బంగాళాఖాతంలోకి ప్రవేశించే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాల సూచన ఉన్నప్పటికీ, భూమిపై భానుడి ప్రతాపం తగ్గడం లేదు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని, ఈ నెల 22వ తేదీ వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. గత 24 గంటల్లో నిజామాబాద్‌లో గరిష్ఠంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట మరియు నిర్మల్ జిల్లాల్లో కూడా 43 నుంచి 44 డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పుల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల తర్వాత అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణులు ఎండల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది.

# కేరళ సీఎంగా వీడిసతీషన్

**మొదటిపేజీ తరువాయి..** యూడీఎఫ్ కూటమి ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 140 స్థానాలకు గాను ఈ కూటమి 102 చోట్ల జయకేతనం ఎగురవేసి అధికారాన్ని కైవసంచేసుకుంది. వృత్తిరీత్యా న్యాయవాది అయిన వి.డి. సతీశన్ రాజకీయ ప్రస్థానం విద్యార్థి విభాగం నుంచి ప్రారంభమైంది. 1964లో కొచ్చి సమీపంలోని నెట్టూర్‌లో జన్మించిన ఆయన, యూత్ కాంగ్రెస్ ద్వారా పార్టీలో కీలక నేతగా ఎదిగారు. ఎటువంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా, సంస్కరణాభిలాషిగా పేరు తెచ్చుకున్న సతీశన్, పరావుర్ నియోజకవర్గం నుండి వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2021లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన ఆయన, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ (ాణఖీ) ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి అక్రమాలను ఎండగట్టడంలో కీలక పాత్ర పోషించారు. జాతీయ స్థాయిలో పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, కేరళలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. ఎమ్మెల్యేల అభిప్రాయ సేకరణలో ఇతర నేతల పేర్లు వినిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాదరణను పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ నాయకత్వం, సతీశన్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని నిర్ణయించింది.

# పీజీ కోర్సుల్లో ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష

**మొదటిపేజీ తరువాయి..** జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. రూ. 2 వేల జరిమానాతో జూన్ 18 వరకు గడువు ఉంటుంది. జూలై మొదటి వారంలో ఆన్‌లైన్ పద్ధతిలో ప్రవేశ పరీక్షలు నిర్వహించి, ఆగస్టు మొదటి వారం నుంచి తరగతులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదే క్రమంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీపై కూడా చర్చ జరిగింది. పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉందని, అధ్యాపకుల కొరత వల్ల పరిశోధన రంగంపై ప్రభావం పడుతోందని వీసీ ప్రతాప్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నియామక ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యంపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వెల్లడించారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం

### ముగ్గురు సభ్యులతో కమిటీకి సిఎం ఆమోదం

**అమరావతి, మే14 :** అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# పర్యాటక రంగంలో భారత్ - అమెరికా బంధం

**అమరావతి, మే14** పర్యాటక రంగంలో భారత్ – అమెరికా బంధం బలోపేతమవుతోందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌తో 'యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ గురువారం జరిగింది. రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు కురిపించింది. అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళ్తామని వెల్లడించారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే పక్రియలో ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్ – అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేశ్‌కి ప్రత్యేక పుస్తకం అందజేశారు.

# చివరిగింజ వరకు కొంటాం

### రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ

### పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

**ఖమ్మం, :** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

# గార్బేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు

### కొత్త వాహనాలను ప్రారంభించిన ఎంపి

**విజయవాడ, మే14 :** విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(వీఎంసీ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జేసీబీ వాహనాల ప్రారంభం ఆనందదాయకమని అన్నారు. గతంలో ఈ ప్రాంత వాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బోండా ఉమా.. నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కారణం ఎమ్మెల్యే ఉమా అనడంలో అతిశయోక్తి లేదన్నారు. డ్రైనేజ్‌లు, రోడ్లను సుందరీకరణగా తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిన్న పనులు కూడా జరగలేదని విమర్శించారు. గ్రేటర్ విజయవాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. జేసీబీ యాజమాన్యానికి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు నిరంతరం కేంద్రం నుంచి నిధులు తెస్తున్నారని ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. ప్రధాని, సీఎం.. ప్రతినెల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటూ ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. గతంలో చెత్తా చెదారంగా ఉన్న ఈ ప్రాంతాన్ని టీడీపీ ప్రభుత్వం.. చెత్త నుంచి సంపద సృష్టించే దిశగా మారుస్తోందని అన్నారు. విజయవాడ నగర అభివృద్ధి ఎంపీ కేశినేని శివనాథ్ కృషికి నిదర్శనమన్నారు. రూ.23 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అధికారం అలంకారం కాదని.. ఒక బాధ్యత అని బోండా ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

### వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

### బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**హైదరాబాద్, మే14 :** బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరపు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా డుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ–మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హాజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

# చెన్నై ఎక్స్‌పెస్‌లో సాంకేతిక లోపం

### రెండున్న గంటలపాటు నిలిపివేత

**నల్లగొండ, మే14 :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు పాటు నిలిచిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. మరమ్మతుల అనంతరం రైలు 9:50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ట్రైయిన్ ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# ఇల్లందు పట్టణ కాంగ్రెస్ సారథిగా బోల్ల సూర్యం

- **ముప్పై ఏళ్ల ప్రస్థానం.. మూడడుగుల వ్యూహం: ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా 'వ్యూహకర్త' సూర్యం**
- **విధేయతకు దక్కిన గౌరవం: కనకన్న సైనికుడికి పట్టణ కాంగ్రెస్ పగ్గాలు**

ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)

రాజకీయాల్లో పదవి అంటే కేవలం హోదా కాదు, అది ఒక బాధ్యత. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, కమ్యూనిస్ట్ సిద్ధాంతాల పునాది నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం వరకు నిరంతరం ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు బోళ్ల సూర్యం. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అచంచల విశ్వాసాన్ని పొందుతూ, ఇప్పుడు ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా నియమితులవ్వడం స్థానిక రాజకీయాల్లో ఒక కీలక మలుపు.



**విశ్వాసానికి దక్కిన గౌరవం**

ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాటం చేసే సైనికుడికి అగ్రపీఠం దక్కితే ఎలా ఉంటుందో బోళ్ల సూర్యం నియామకం అలాగే ఉంది. గత 9 ఏళ్లుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వెన్నంటే ఉండి, నియోజకవర్గ అభివృద్ధిలోనూ, పార్టీ బలోపేతంలోనూ ఆయన పోషించిన పాత్ర అమోఘం. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుత,.."కనకన్న నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. పార్టీ శ్రేణులను ఏకోన్ముఖం చేసి, కాంగ్రెస్ జెండాను ఇల్లందు గడ్డపై రెపరెపలాడిస్తాను" అని ఉద్వేగంగా ప్రకటించారు.

**విద్యార్థి ఉద్యమాలే పునాది**

సూర్యం రాజకీయ ప్రస్థానం నిన్న మొన్నటిది కాదు. 1988లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ద్వారా రాజకీయ ఓనమాలు దిద్దుకుని, ఆపై ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిగా యువత గొంతుకయ్యారు. ఆనాటి నుంచి నేటి వరకు ఆయన ప్రస్థానంలో ఎక్కడా రాజీ పడలేదు. సిద్ధాంతం ఏదైనా సరే, ప్రజా సమస్యలే పరమావధిగా ఆయన సాగించిన పోరాటం నేటి తరం యువ రాజకీయ నాయకులకు ఒక దిక్సూచి.

**పదవి కొత్త కాదు.. బాధ్యత అదనమే**

2006లోనే కమ్యూనిస్ట్ పార్టీ పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సూర్యం, 2014 వరకు మూడు పర్యాయాలు అదే పదవిలో కొనసాగడం ఆయన సమర్థతకు నిదర్శనం. ఆ తర్వాత జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కీలక నిర్ణయాల్లో భాగస్వామి అయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఎలా నడిపించాలో, ప్రత్యర్థుల వ్యూహాలను ఎలా తిప్పికొట్టాలో తెలిసిన 'వ్యూహకర్త'గా ఆయనకు పేరుంది..

**విధేయతకు మారుపేరుగా 9 ఏళ్ల ప్రయాణం**

2018 నుండి నేటి వరకు కోరం కనకయ్యకి ప్రధాన అనుచరుడిగా, ఆయన నీడలా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నారు. అధికారం ఉన్నా లేకపోయినా, కష్టకాలంలోనూ ఎమ్మెల్యే వెంటే ఉండి నమ్మకానికి నిలువెత్తు రూపంగా నిలిచారు.



రాజకీయాల్లో 'జంపింగ్‌లు' సర్వసాధారణమైన ఈ రోజుల్లో, తొమ్మిదేళ్ల పాటు ఒకే నాయకుడి వెనుక నిలబడటం ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తోంది.

**సమన్వయమే సూర్యం లక్ష్యం**

ప్రస్తుత బాధ్యతలో భాగంగా పట్టణంలోని కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేయడంపై ఆయన దృష్టి సారించనున్నారు. సీనియర్లను గౌరవిస్తూ, జూనియర్లను ఉత్సాహపరుస్తూ పార్టీని ఒక పటిష్టమైన కోటలా మార్చడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. కనకయ్య మార్గనిర్దేశంలో ఇల్లందు పట్టణాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు సూర్యం సిద్ధమయ్యారు. రాజకీయాల్లో నాయకుడు పుట్టడు, పోరాటాల నుంచి ఉద్భవిస్తాడు. బోళ్ల సూర్యం నియామకం చూస్తుంటే, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు ఎప్పుడైనా గుర్తింపు లభిస్తుందని అర్థమవుతుంది. ఇల్లందు రాజకీయాల్లో ఈ నూతన నాయకత్వం ఎలాంటి మార్పులు తీసుకువస్తుందో, ప్రజల ఆశలను ఎలా నెరవేరుస్తుందో వేచి చూడాలి.

# ఇల్లందు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల రాము

- **కనకన్న సైనికుడికి మండల బాధ్యతలు: ఇల్లందు కాంగ్రెస్‌లో కొత్త జోష్**
- **మాజీ ఎంపీపీ నుంచి మండల అధ్యక్షుడి వరకు: ప్రజా నేత మండల రాము సరికొత్త ప్రస్థానం**


ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు మండల రామును నియమిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట లక్ష్మీ ప్రసన్న ప్రకటించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులకు గుర్తింపునిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం ఇల్లందు రాజకీయాల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

**అపార అనుభవం.. అచంచల విశ్వాసం**

మండల రాము కేవలం రాజకీయ నాయకుడే కాదు, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి. గతంలో ఎంపీటీసీగా, ఎంపీపీగా పనిచేసిన అపారమైన అనుభవం ఆయనకు ఉంది. స్థానిక స్వపరిపాలనపై ఆయనకున్న పట్టు పార్టీకి పెద్ద అసెట్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇల్లందు కోరం కనకయ్యకి అత్యంత నమ్మకస్తుడిగా, ఆయన అడుగులో అడుగు వేస్తూ రాము సాగిస్తున్న





ప్రయాణం ఇప్పుడు ఈ కీలక బాధ్యతను తెచ్చిపెట్టింది.

**పేదల పక్షపాతిగా సుపరిచితుడు**

ఇల్లందు మండలంలో మండల రాము పేరు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. కేవలం పదవులకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా ఆయన నిరంతరం కృషి చేస్తూ ఉంటారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే ఆయన నైజం, అందరితో కలిసిపోయే మనస్తత్వం వల్ల మండలంలోని ప్రతి గ్రామంలో ఆయనకు బలమైన పట్టు ఉంది. ఈ ప్రజాదరణే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని మండలంలో తిరుగులేని శక్తిగా మార్చడానికి దోహదపడనుంది.

**నాయకత్వానికి కృతజ్ఞతలు.. అభివృద్ధికి సంకల్పం**

తన నియామకంపై మండల రాము స్పందిస్తూ.. జిల్లా అధ్యక్షురాలు తోట లక్ష్మీ ప్రసన్నకి, ఎమ్మెల్యే కోరం కనకయ్య కి, ఎంపీ బలరామ్ నాయక్‌కి, మంత్రులకు, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామి అవుతూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తానని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లా దిశ కమిటీ సభ్యురాలిగా బానోత్ శారద

- **ప్రజా పక్షపాతికి కీలక బాధ్యత**

ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)

జిల్లా అభివృద్ధిలో కీలక భూమిక పోషించే 'దిశ' కమిటీ సభ్యురాలిగా రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద ఎంపికయ్యారు. క్షేత్రస్థాయిలో ప్రజల కష్టసుఖాలు తెలిసిన ఒక మహిళా ప్రతినిధికి జిల్లా స్థాయి కమిటీలో చోటు దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆమెను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.




**అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

సర్పంచ్‌గా తన గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న శారద సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆమెను అభినందిస్తూ.. "పదవులు కేవలం అలంకారప్రాయం కాకూడదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని" సూచించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో దిశ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి**

జిల్లా స్థాయిలో జరిగే అభివృద్ధి పనుల సమీక్ష, కేంద్ర నిధుల వినియోగంపై పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు ఈ కమిటీపై ఉంటాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించాలని శారదకి ఎమ్మెల్యే సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగిన శారద, సామాన్యుల గొంతుకగా నిలుస్తారని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# బండి సంజయ్ కుమారుడిని అరెస్ట్ చేయాలి

- **పీవైఎల్ డిమాండ్**

ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)




మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వాంకుడోతూ మోతిలాల్ డిమాండ్ చేశారు. గురువారం ఇల్లందులో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదై ఐదు రోజులు గడుస్తున్నా, పోలీసులు ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు. మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని నిందితుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మోతిలాల్ డిమాండ్ చేశారు. గతంలో కూడా భగీరథ కాలేజీలో ర్యాగింగ్, భౌతిక దాడులకు పాల్పడిన చరిత్ర ఉందని గుర్తు చేస్తూ.. చట్టం ముందు అందరూ సమానమే అన్న విషయాన్ని ప్రభుత్వం నిరూపించాలని కోరారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గమని, బాధిత బాలికకు తక్షణమే రక్షణ కల్పించాలని హితవు పలికారు. మరోవైపు నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఎన్‌టీఏ ను వెంటనే రద్దు చేసి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఇల్లందు కాంగ్రెస్ మండల, టౌన్ అధ్యక్షుల నియామకం

ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)

ఇల్లందు నియోజకవర్గంలో మండల, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలకు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇల్లందుటౌన్ అధ్యక్షుడిగా బొల్ల సూర్యం, ఇల్లందుమండల అధ్యక్షుడిగా మండల రాంమహేష్, టేకులపల్లి మండల అధ్యక్షుడిగా లక్కినేని శ్యామ్ మోహన్ నియమితులయ్యారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

11 May, 2026

ORDER

In consultation with Smt. THOTA DEVI PRASANNA, President, Bhadradri Kothagudem District Congress Committee, the proposals for the appointment of Mandal / Town Presidents in Yellandu Assembly Constituency of Bhadradri Kothagudem District has been approved, with immediate effect.

| Sl. No. | Name of the Mandal / Town | Name of the President |
|---|---|---|
| 1 | Yellandu Town | Bolla Suryam |
| 2 | Yellandu | Mandala Ram Mahesh |
| 3 | Tekulapalli | Lakkineni Shyam Mohan |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from gross-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee

# బోళ్ల సూర్యం నియామకంపై నరసింహ రెడ్డి హర్షం





ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)

పదవులు ఎవరైనా చేపట్టవచ్చు, కానీ ఆ పదవికి సార్థకత చేకూరాలంటే ప్రజా సేవలో అంకితభావం ఉండాలి. ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బోళ్ల సూర్యం నియామకం పట్ల స్థానిక నాయకులు నరసింహ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాజకీయాల్లో పదవుల కంటే వ్యక్తుల మధ్య ఉండే అనుబంధం, ప్రజా క్షేమం ముఖ్యమని నరసింహ రెడ్డి ఈ సందర్భంగా చాటిచెప్పారు.

**సేవా దృక్పథమే అసలైన విజయం**

నరసింహ రెడ్డి సూర్యంను అభినందిస్తూ.. "బోళ్ల సూర్యం కేవలం పదవి కోసమే కాకుండా, సామాన్య ప్రజల గొంతుకగా నిలవాలని" ఆకాంక్షించారు. పదవి అనేది ఒక బాధ్యత అని, ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్యం తన మార్కు చూపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సూర్యం మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలి

- **మెట్రో రైలులో ప్రయాణం చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.**

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని ప్రతి ఒక్కరికి అవగాహన రావాలని వీలైనప్పుడల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వాడాలని పిలుపునిస్తూ గురువారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మెట్రో రైలులో ప్రయాణించారు.

జన సంఘర్షణ

శుక్రవారం 15 మే 2026

# కాంగ్రెస్‌లో 'నామినేటెడ్' చిచ్చు: వలసవాదులకే పెద్దపీట

**❑ ఇల్లందులో భగ్గుమన్న అసమ్మతి.. ఎమ్మెల్యే తీరుపై మాజీ మండల అధ్యక్షుడు పోశం వెంకటేశ్వర్లు ధ్వజం**

ఇల్లందు మే 14 ( జన సంఘర్షణ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల పంపకం రాజకీయ దుమారాన్ని రేపుతోంది. దశాబ్ద కాలంగా పార్టీ కోసం చెమటోడ్చిన నిఖార్సైన కార్యకర్తలను పక్కన పెట్టి, కేవలం నాయకుల చెప్పుచేతల్లో ఉండేవారికి, కనీసం పార్టీ సభ్యత్వం లేని వలసవాదులకు పదవులు కట్టబెట్టడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై ఇల్లందు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు పోశం వెంకటేశ్వర్లు నిప్పులు చెరిగారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన వారిని విస్మరించి, అధికార దాహంతో పార్టీలు మారే 'ఊసరవెల్లి' రాజకీయ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడంపై వెంకటేశ్వర్లు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. "మూడేళ్ల పని అనుభవం ఉండాలని నిబంధనలు చెప్పిన అధిష్టానం, ఇప్పుడు అనామకులకు పదవులు ఎలా ఇస్తుంది?" అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య తన అనుచర వర్గానికే పెద్దపీట వేస్తూ, కాంగ్రెస్ మూల సిద్ధాంతాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యేలదే అంతిమ నిర్ణయం అనడం సిగ్గుచేటని, క్షేత్రస్థాయి పరిస్థితులను జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న గమనించకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుల కనుసన్నల్లోనే ఈ అన్యాయం జరుగుతోందని వెంకటేశ్వర్లు అనుమానం వ్యక్తం చేశారు. పైరవీకారులకే పదవులు దక్కితే సాధారణ కార్యకర్త గతి ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "మీ పదవులు కార్యకర్తలు పెట్టిన భిక్ష అని మరవకండి" అంటూ ప్రజాప్రతినిధులను ఆయన హెచ్చరించారు. ఏనుగు



తన నెత్తిన తానే మన్ను పోసుకున్న చందంగా ఇల్లందులో కాంగ్రెస్ పరిస్థితి తయారవుతోందని విశ్లేషించారు. ఏ నోటితోనైతే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకున్నామో, ఇప్పుడు అదే నోటితో ఎందుకు గెలిపించామా అని కార్యకర్తలు మధనపడుతున్నారని, ఇది పార్టీ మనుగడకే ప్రమాదకరమని హెచ్చరించారు. తక్షణమే అధిష్టానం జోక్యం చేసుకొని నిబద్ధత గల నాయకులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని పోశం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. స్వార్థపరుల కోసం అసలైన కాంగ్రెస్ వాదులను బలిపెడితే రాబోయే రోజుల్లో పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# అన్నదాతకు అకాల కష్టం.. ఆంక్షలు లేని కొనుగోళ్లే దానికి పరిష్కారం

**❑ రేపల్లెవాడలో ధాన్యపు కుప్పలను పరిశీలించిన సిపిఐ బృందం.. రైతులను ఆదుకోవాలని డిమాండ్**

ఇల్లందు మే 14 (జన సంఘర్షణ)

ఆకాశం కన్నెర్ర చేయడంతో ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే తడిసి ముద్దవుతుంటే, అన్నదాత కంట నీరు ఆగడం లేదు. అకాల వర్షాల ధాటికి ధాన్యపు కల్లాలు జలమయమై రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ నేపథ్యంలో ఇల్లందు మండలంలోని రేపల్లెవాడలో దెబ్బతిన్న ధాన్యపు కల్లాలను సిపిఐ నాయకత్వ బృందం గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. రైతుల పడుతున్న అవస్థలను చూసి చలించిన నాయకులు, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

**నిబంధనల కొర్రీలు వద్దు - అన్నదాతను ఆదుకోవాలి**

ఈ సందర్భంగా సిపిఐ ఇల్లందు మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రకృతి ప్రకోపానికి బలైపోయిన రైతును ఆదుకోవాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. "తేమ శాతం పేరుతోనో, మరే ఇతర సాంకేతిక కారణాలతోనో కొనుగోళ్లలో ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. కల్లాల్లో ఉన్న ప్రతి గింజను ప్రభుత్వం నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



**అయోమయంలో అన్నదాత: క్షేత్రస్థాయి పరిశీలన**

కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని చూపిస్తూ రైతులు తమ ఆవేదనను నాయకుల దృష్టికి తెచ్చారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెడితే, తీరా గిట్టుబాటు ధర దక్కుతుందన్న సమయంలో వర్షం పడటం వారిని కోలుకోలేని దెబ్బ తీసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కల్తి రామ్మూర్తి, ఎస్.కె. రజాక్, బల్లెం జనార్ధన్ తదితరులు పాల్గొని, రైతులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి, యుద్ధప్రతిపాదికన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని వారు కోరారు.

**ప్రభుత్వ వైఖరిపై విమర్శలు**

వర్షాలు వస్తాయని తెలిసినా ముందస్తుగా ధాన్యపు సేకరణను వేగవంతం చేయడంలో యంత్రాంగం విఫలమైందని నాయకులు విమర్శించారు. రైతుల కష్టార్జితం నేలపాలు కాకముందే స్పందించాలని, తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర కల్పించి రైతుల ఆత్మహత్యలను నివారించాలని బొప్పిశెట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ గ్రామస్తులు, బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గోడును వెళ్లబోసుకున్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ పార్క్

**❑ ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నగరాల సౌందర్యవృద్ధిని దృష్టిలో పెట్టుకుని పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో సీఎంసీ, కాలనీ అసోసియేషన్ సహకారంతో నూతనంగా నిర్మించి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చిన్నారుల కోసం పార్క్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, నియోజకవర్గం నాయకులు, స్థానిక ప్రజలతో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్య సాధనలో ఈ చర్యలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నాయని, ఆధునిక వసతులతో కూడిన పార్కులు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడమే కాకుండా పిల్లలు, యువత, వృద్ధులకు విశ్రాంతి, వినోద కేంద్రాలుగా మారుతున్నాయని అన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పరిశుభ్రమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని, పట్టణాలు గ్రామాల్లో ఆధునిక సదుపాయాలతో పార్కులను అభివృద్ధి చేస్తూ వాకింగ్ ట్రాక్‌లు ,పిల్లల ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తోందని, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యం, జీవన నాణ్యత మెరుగుపడేలా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు హరిత తెలంగాణ సాధనకు దోహదపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, బల్లింగ్ గౌతమ్ గౌడ్, శేఖర్ ముదిరాజ్, మన్నేపల్లి సాంబశివ రావు, సుబ్బ రావు, సంజు, పద్మ రావు, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆల్విన్ కాలనీ అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి, రాజధర్మ రెడ్డి, మల్లేష్, నర్సిములు, లక్ష్మ రెడ్డి, పెద్ది రెడ్డి, సాంబశివ రెడ్డి, శ్రీనివాస్, వేణు గోపాల్, రవీంద్ర రెడ్డి, కిషన్ రావు, సుదర్శన్ రాజు, గోపాల్, సదానంద్ రెడ్డి, వెంకటేశ్వర రావు, శివ శంకర్ రెడ్డి, రమణ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ యాదవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో మోసం చేసిన ఎస్సై

హైదరాబాద్ కుకట్పల్లి పోలీస్ స్టేషన్/మే 14/(జన సంరక్షణ)



మహిళా కానిస్టేబుల్‌ను ప్రేమ పేరుతో ఓ ఎస్సై మోసం చేశాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాక ఉన్నతాధికారులు సదరు ఎస్సైని సస్పెండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..2018 బ్యాచ్‌కు చెందిన ఎస్సీ.సురేశ్ కుమార్ కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్నాడు. అతడికి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్‌తో పరిచయం ఏర్పడింది. తర్వాత ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడంతో సురేశ్‌కు యువతి మరింత దగ్గరైంది. కొన్నాళ్ల తర్వాత పెళ్లి విషయంపై యువతి ఒత్తిడి చేసింది. అయితే సురేశ్ ఏవేవో సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఇటీవల పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం.

## అంబులెన్స్ లేక.... ఉన్నరాక

**❑ మృతదేహాన్ని బైక్‌పై తీసుకెళ్లిన స్నేహితులు.**

ఆంధ్రప్రదేశ్ జిల్లా/మే 14/(జన సంఘర్షణ)




ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా: చౌడేపల్లి(మం) ఎగువ మల్లెలవారిపల్లికు చెందిన వెంకటేష్ 30 సం. గుండె పోటు తో మృతి.. గుండె నొప్పి రావడంతో వెంకటేష్‌ను బైక్‌పై చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చిన స్నేహితులు. వెంకటేష్ మృతి చెందాడని తెలిపిన డాక్టర్లు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్ళేందుకు ఆటో డ్రైవర్లను అడిగిన స్నేహితులు. ఆటోలో మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు నిరాకరించిన ఆటో డ్రైవర్లు. మృతదేహాన్ని బైక్ పైనే స్వగ్రామానికి తీసుకెళ్లిన స్నేహితులు.

## ఈ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధికి తోడు

**❑ పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):




తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఈ పరిశ్రమలు వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బసవరాజ శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ పదవి బాధ్యతల స్వీకార మహోత్సవం వసంత్ విహార్ ఫంక్షన్ హాల్, నాగోలు లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు, స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారితో హాజరై వారికి శాలువాలతో సత్కారించి అభినందనలు, శుభాకాంక్షలు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలియజేశారు. అనంతరం బ్రాహ్మణ సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమాజంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు సహకరించి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేసి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణ సంఘాలు, ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి వినతిపత్రం అందజేత

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి గురువారం సెంట్రింగ్ కార్మికులు వారి సమస్యలను వినతిపత్రం ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరుతూ ఏలాంటి భవన నిర్మాణ పనుల్లో అయినా సెంట్రింగ్ కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తారని, అటువంటి వారికి జీవిత బీమా కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, 10 లక్షలు బీమా ప్రభుత్వం వారి కల్పించాలని అలాగే సెంట్రింగ్ మెటీరియల్ దొంగిలించి కొనే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రైల్వే లో ఎటువంటి చట్టం ఉందో అదేవిధంగా సెంట్రింగ్ వారి సామాన్లు విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. మానవతా దృక్పథంతో జిహెచ్ఎంసి వారు కూడా వీరి పట్ల మెలగాలని ఏదైనా భవనాన్ని కూల్చేటప్పుడు వీరు కష్టార్జితం కూడా ధ్వంశమవుతుందని అది గుర్తించి వీరికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండాలని వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి.హనుమంతరావుకి శుభాకాంక్షలు

**❑ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.**

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ నాయకులు వి.హనుమంతరావుకి ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గురువారం వారి అనుభవం, మార్గదర్శకత్వం రాష్ట్ర ప్రగతికి మరింత దిశానిర్దేశం చేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

## న్యాయం ముంగిట 'మొబైల్' సంక్షోభం

**❑ జి.ఓ. 70పై భద్రాద్రి న్యాయవాదుల గళం**

భద్రాచలం మే 14 (జన సంఘర్షణ)



భద్రాచలం: ఏజెన్సీ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాలకు అందాల్సిన న్యాయం మళ్ళీ అధికారుల గదులకే పరిమితం కాబోతుందా? వేగవంతమైన న్యాయం కోసం దశాబ్దాల పోరాట ఫలితంగా వచ్చిన 'మొబైల్ కోర్టుల' వ్యవస్థను రద్దు చేయడం వెనుక ప్రభుత్వ ఆంతర్యం ఏమిటి? అన్న ప్రశ్నలు ఇప్పుడు భద్రాద్రి ఏజెన్సీలో ఉదయిస్తున్నాయి. మొబైల్ కోర్టులను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్.టి. నెం.70ని తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించిన తీరు సమస్య తీవ్రతను చాటిచెబుతోంది. న్యాయ విచారణ బాధ్యతలను మళ్ళీ ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం వల్ల పరిపాలనాపరమైన ఒత్తిళ్లతో పేదలకు న్యాయం దక్కడం అందని ద్రాక్షలా మారుతుందని, ఇది హైకోర్టు తీర్పుల స్ఫూర్తికి విరుద్ధమని సీనియర్ న్యాయవాదులు మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఇదే తరుణంలో బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొడాలి శ్రీనివాసన్‌ను మంత్రి సత్కరించడం, వృత్తిపరమైన సేవా దృక్పథాన్ని కొనియాడడం ఒక సానుకూల సంకేతమైనప్పటికీ, గిరిజన ప్రాంతాల్లో న్యాయ పరిరక్షణ కోసం ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## భద్రాచల పునర్వైభవంపై మంత్రి తుమ్మల దిశానిర్దేశం

◆ సంకల్పం పుష్కరం.. లక్ష్యం సుందరం



భద్రాచలం మే 14 (జన సంఘర్షణ)

"పుష్కరం అంటే కేవలం ఒక పండుగ కాదు, అది భద్రాద్రి పుణ్యక్షేత్రం యొక్క ఆత్మగౌరవం.. వచ్చే భక్తుడి మనసులో ఇక్కడి ఏర్పాట్లు ఒక చెరగని జ్ఞాపకంగా మిగిలిపోవాలి" అన్న బలమైన సంకల్పంతో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను సమాయత్తం చేశారు. గురువారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడిన తీరు కేవలం ఆదేశాలకే పరిమితం కాలేదు, అది భద్రాచలం పునర్వైభవం పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటి చెప్పింది. చెత్త నుండి గ్యాస్ ఉత్పత్తి చేయాలన్న ఆయన వినూత్న ఆలోచన, అభివృద్ధి కేవలం బాహ్యంగా కాకుండా స్థిరంగా ఉండాలనే సీనియర్ నాయకుడి దార్శనికతకు అద్దం పడుతోంది. పుష్కర స్నానానికి వచ్చే భక్తుల భద్రత, వరద ముంపు గ్రామాల్లో ముందస్తు షట్టర్ల మరమ్మతులపై ఆయన చేసిన హెచ్చరిక అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచింది. వ్యవస్థలన్నీ సమన్వయంతో కదిలితేనే భద్రాచలం 'సర్వసుందర పట్టణం'గా మారుతుందని, ఆ లక్ష్యం దిశగా ప్రతి అధికారి ఒక బాధ్యతాయుత పౌరుడిగా పనిచేయాలని తుమ్మల పిలుపునివ్వడం భవిష్యత్ కార్యాచరణకు దిక్సూచిలా నిలిచింది.

## ప్రజల చెంతకే పాలన - 21వ వార్డులో పెన్షన్, కంటి వైద్య శిబిరాల సందడి

◆ ఇల్లందులో 'సేవా' యజ్ఞం



ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో జనహితమే లక్ష్యంగా కౌన్సిలర్ నీలాపు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెన్షన్ పంపిణీ, ఉచిత కంటి వైద్య శిబిరాల కార్యక్రమం ఒక ఆదర్శవంతమైన ముందడుగుగా నిలుస్తోంది. పాలన అనేది ప్రజల కోసం వెతకడం కాకుండా, ప్రజల ముంగిటకే పాలన చేరాలనే ఉన్నత ఆశయంతో సబ్ జైల్ బస్తీ నివాసుల కోసం ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయడం అభినందనీయం. ఉదయం 11 గంటల నుండి ఎండి. అంజాద్ ఖాన్ నివాసం వద్ద, మధ్యాహ్నం 3 గంటల నుండి రైల్వే ట్రాక్ సమీపంలోని ఎండి. ఖాదర్ గృహం వద్ద నిర్వహించే ఈ శిబిరాలు సామాన్యుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతున్నాయి. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులు తమ గుర్తింపు పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం వెనుక, అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ ఫలాలకు దూరం కాకూడదనే తపన కనిపిస్తోంది. ఆరోగ్యమే మహాభాగ్యమనే సూక్తిని పాటిస్తూ, కంటి చూపు సమస్యలతో బాధపడే వారు నిర్ణీత సమయానికి హాజరై వైద్య సేవలు పొందడం ద్వారా తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని, ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రతి వార్డుకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నాం.

## హనుమాన్ మందిరం పున ప్రారంభ మహోత్సవానికి, భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

పోతంగల్. హంగర్గా/ మే 14 /(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గా గ్రామంలో గురువారం హనుమాన్ మందిరం పున ప్రారంభ భూమి పూజ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, టీపి సీసీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరడి గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు కలిసికట్టుగా, నిలబడి, హనుమాన్ మందిరం నూతనంగా కట్టుకోవడానికి, ట్రాక్టర్ యజమాన్యం తరపున 18 నుండి 20 లక్షలు జమ చేయడం జరిగిందని సర్పంచ్ వెల్లడించడం జరిగింది. గ్రామ ప్రజలు పెద్దలు దాతలు అందరూ కలిసి కొన్ని జమ చేసుకొని, ప్రారంభిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ మండల అధ్యక్షుడు ఎజాజ్ ఖాన్ స్థానిక, సర్పంచ్, ఉదయ్ భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరడి గంగాధర్, ఎమ్మార్వో విష్ణు, ఎంపీడీవో చందర్, పోతంగల్ మండల నాయకులు, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నిరుద్యోగుల ఆవేదన సభను విజయవంతం చెయ్యండి



హైదరాబాద్,మే 14 (జనసంఘర్షణ): మే 20 రోజు జరిగే నిరుద్యోగ ఆవేదన సభను విజయవంతం చేయాలని చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ ముందు నిరుద్యోగులందరు కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూన్ 2 లోగా 2 లక్షల ఉద్యోగాలకు సంబంధించిన అన్ని రకాల నోటిఫికేషన్లు విడుదల చెయ్యాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ నిరుద్యోగుల ఆవేదన సభకు భారీగా యావత్తు తెలంగాణ నిరుద్యోగులందరు తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని కోరారు.

## ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి







మంచిర్యాల జిల్లా/మే 14/(జన సంఘర్షణ)

మందమర్రి సింగరేణి ఏరియా ఖఖ-5 గని పై శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఏడుకోల పవన్ కుమార్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.పాల్గొన్న మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అధికారులు. మంత్రి వివేక్ వెంకటస్వామి శాలువాతో సన్మానించిన సింగరేణి కార్మికులు, అధికారులు. కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞలో మంత్రి వివేక్. శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్. సింగరేణి కార్మికులతో ఇంటరాక్ట్ కార్యక్రమం చేపట్టిన మంత్రి వివేక్. సింగరేణి కార్మికులతో కాకా కుటుంబానికి విడదీయలేని బంధం. సింగరేణి సంస్థ అభివృద్ధికి బాధ్యతగా కార్మికులు,అధికారులు కృషి చేయాలి. 400 కోట్లను సింగరేణి సంస్థకు ఇప్పించి లక్ష ఉద్యోగాలు కాపాడిన వ్యక్తి కాకా వెంకటస్వామి. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం కోల్ బ్లాక్ టెండర్లలో సింగరేణి సంస్థ పాల్గొంటుంది. ప్రేక్స్ పై ఇన్ కామ్ ట్యాక్స్ సమస్యను పరిష్కరించేందుకు సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాను. రిటైర్డ్ కార్మికులకు 10 వేల పెన్షన్ వచ్చేలా ఎంపీ వంశీ క్రిష్ణ పార్లమెంట్ లో కృషి చేస్తున్నారు. కొత్త గనులు వస్తె కొత్త ఉద్యోగాలు వస్తాయి. కాంట్రాక్ట్ కార్మికులకు మినిమం వేజెస్ పెంచేలా ముఖ్యమంత్రి అధ్యక్షన త్వరలో పరిష్కరిస్తాం. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2 ద్వారా 5 వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఫారెస్ట్ అనుమతులు రాగానే గని నీ ప్రారంభిస్తాం. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి






బాన్సువాడ/మే 14/(జన సంఘర్షణ)

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు వివాహాది, శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. వర్ని మండల కేంద్రంలోని వీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి వర్ని మండల జెడ్పీటీసీ రాణజ్య నాయక్( బాణోత్ రామ్ చందర్ కుమార్తెలు ) మనుమరాళ్లు సాత్విక, తన్విశ్రీ ల నూతన వస్త్రధారణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వర్ని మండలం శంకోర గ్రామంలో, బాన్సువాడ గ్రామీణ మండలం రాంపూర్ తండా వాస్తవ్యులు గోవింద్ నాయక్ కుమారుడు దేవి సింగ్ వివాహానికి హాజరై నూతన వధూవరులు దేవిసింగ్ - మౌనిక గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గత మూడు రోజుల క్రితం రుద్రూర్ మండల కేంద్రం మహమ్మద్ ఫిరోజ్ వివాహానికి అందుబాటులో లేకపోవడంతో వారి ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి మహమ్మద్ ఫిరోజ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమాలలో బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కౌలాస్ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు

◆ కౌలాస్ ప్రాజెక్టు నుంచి మంజీరాలోకి నీటి విడుదల
◆ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన





జుక్కల్ కౌలాస్ /మే 14/(జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన జుకల్ నియోజకవర్గంలో 1998లో ఈ ప్రాంత వాసులకు సాగునీటిని అందించాలని లక్ష్యంతో కౌలాస్ వాగుపై ప్రాజెక్టును నిర్మించారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కౌలాస్ ప్రాజెక్టు రైతులకు అంకితం చేశారు. మూడు దశాబ్దాల నుంచి ఈ ప్రాజెక్టు మరమ్మత్తులు పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో. ప్రాజెక్టు స్పిల్ వే పగుళ్ల బారిన పడింది, అంతేకాకుండా గేటు నుంచి నీటి లెక్కేజీలు జరుగుతున్నాయి. దీనివల్ల చివరాయకట్టుకు సాగునీరు అందక వేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు ప్రాజెక్టుపై ఆశలు వదులుకొని కొంతమంది మెట్ట పంటలు సాగు చేస్తుండగా, కొంతమంది బోర్లు వేసుకొని వరి సాగు చేసుకుంటున్నారు. 1.247 టీఎంసీల సామర్థ్యంతో ఈ కౌలాస్ ప్రాజెక్టును నిర్మించారు. 9000 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టుపై పాలకుల నిర్లక్ష్యం నీడలు అల్లుకోవడంతో చివరికి 3000 ఎకరాలు కూడా సాగునీరుకు అందించలేక పోతుంది. కారణం పంట కాలువలు శిధిలావస్థకు చేరుకోవడం, దీంతోపాటు గేట్ల నుంచి నీటి లీకేజీ వల్ల సాగునీరు చివరాయకట్టుకు అందడం లేదు. జూకల్, బిచ్కుంద ప్రాంత రైతులకు ఈ కలర్స్ ప్రాజెక్ట్ ద్రా సాగునీరు అందిస్తున్నారు. కానీ గత పాలకులు ఈ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం చూపడంతో గేట్లన్నీ పనికిరాకుండా పోయాయి, గేట్ల సందులో నుంచి నీటి లీకేజీలు అవుతున్నాయి. ఇటీవల కేంద్ర జల వనరుల అధికారులు ఈ ప్రాజెక్టును పరిశీలించి గేట్ల మరమ్మత్తులను చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కౌలాస్ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేపట్టడానికి అధికారులు సిద్ధమయ్యారు. గురువారం నుంచి ఈ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేయనున్నారు. మూడు రోజులపాటు 150 నుంచి 200 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు మంజీరా పర్యాయక ప్రాంతంలో వాగులు, మంజీరా నదిలోకి ఎవరు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషి మేరకు కౌలాస్ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేపట్టుతున్నారు. గేట్ల మరమ్మత్తులతోపటు ప్రధాన కాలువ బాగు చేయాలంటూ రైతులు కోరుతున్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు

జుక్కల్/మే 14/(జన సంఘర్షణ)

డోంగ్లీ మండలం మారేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు పాల్గొని భవనాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం నిజాంసాగర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ



వరంగల్/మే 14/(జన సంఘర్షణ)
లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి చిక్కాడు. ఈ ఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో చోటు చేసుకుంది. అవినీతి అధికారులు మారడం లేదు. తమ వద్దకు పనుల కోసం వచ్చే వారిని లంచాల పేరిట వేధిస్తున్నారు. పైసలు ఇస్తేనే పనులు చేస్తున్నారు. ఇటీవల ఏసీబీ దాడులు పెరిగినా.. లంచాలకు మరిగిన అధికారులు భయపడటం లేదు. తాజాగా లంచం తీసుకుంటూ ఆర్?ఐ ఏసీబీకి చిక్కాడు. వరంగల్ జిల్లా , దుగ్గొండి మండల రెవెన్యు ఇన్‌స్పెక్టర్ రాంబాబు మ్యుటేషన్ కోసం లంచం డిమాండ్ చేశాడు. క్షేత్రస్థాయి విచారణ జరిపి తహసీల్దార్‌కు నివేదికను సమర్పించి, ఫిర్యాదిదారుడి పూర్వీకుల ఆస్తికి మ్యుటేషన్ చేయించడానికి రూ. 10 వేలు అడిగాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఈ మేరకు గురువారం ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటుండగా ఆర్ఐ రాంబాబును ఏసీబీ అధికారులు, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం కార్యాలయంలో సోదాలు చేశారు. నిందితుడైన అధికారిని అరెస్టు చేసి, వరంగల్‌లోని ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తామని అధికారులు తెలిపారు. లంచం అడిగితే ఫోన్ చేయండి. ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఎవరైనా లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ నంబర్ 9440446106 లో ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. వెబ్‌సైట్ ద్వారా కంప్లైట్ చేయొచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# బండి సాయి భగీరథ్ అరెస్టులో ఆలస్యంపై పీఓడబ్ల్యూ ఆందోళన

◆ ఉన్నత వర్గాలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా? అంటూ నిరసన




బోధన్,/ మే 14 :/(జన సంఘర్షణ)
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో గురువారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడుతూ.. బండి సాయి భగీరథ్ కేంద్ర మంత్రికి కుమారుడు కావడం వల్లే అరెస్టులో ఆలస్యం జరుగుతోందని ఆరోపించారు. కేసులో సెక్షన్లు మార్పులు చేసి బెయిల్‌కు అనుకూల పరిస్థితులు కల్పించేందుకు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన న్యాయం జరగాలని, అయితే ఈ కేసులో మాత్రం ఆ న్యాయం కనిపించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలిక కుటుంబానికి అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు బీపాషా బేగం, కళావతి, లక్ష్మి, సాయవ్వ, రెహానా బేగం, శోభ, సుగుణ, రాణి, గంగామణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాలు

◆ దర్శించుకున్న కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.



హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):
గురువారం కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సర్దార్ పటేల్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి వారికి స్వాగతం పలుకుతూ బ్రహ్మోత్సవాల వివరాలను ఆయనకు తెలిపారు. మందడి శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకున్నారు. అంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ఘనంగా, అంగరంగ వైభవంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ప్రతిరోజు ఎంతమంది వస్తే అంత మందికి అన్నదానం చేయడం చాలా గొప్ప విషయమని,ఆ ఏడుకొండలవాడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ఎల్లమ్మబండలో పాదయాత్ర చేసిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):
శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్ సింగ్ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు హామీ రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని సి.ఎం.సి అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి గురు గోవింద్ సింగ్ నగర్ కాలనీలో ఉన్న చెత్త, మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త, మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని ప్రజలకు తెలియచేసారు. సిఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్రవాసు, మల్లయ్య, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్, వెంకటరెడ్డి, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):
మోతినగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం ఆహ్వానం మేరకు గురువారం ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించిన వారి కుమారుడు వినయ్ కుమార్ కోడలు టబుల వివాహ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆప్యాయంగా అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా వారి దాంపత్య జీవితం గడపాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. కుటుంబ బంధాలు, పరస్పర ప్రేమాభిమానాలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుక ఆనందోత్సాహాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతి యాదవ్

గజ్వేల్/మే 14/(జన సంఘర్షణ)



తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతి యాదవ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. పశు పోషణలో అవగాహన ఉన్న సరితను నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. గొర్రెలు మేకలు పెంపకానికి సంబంధించి ఆ వృత్తి చేసే వారికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు పోతాం. వృత్తి కులాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.


## వి.హనుమంత్ రావునీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు

హైదరాబాద్,కూకట్ పల్లి ప్రతినిధి అంజిబాబు,మే 14 (జన సంఘర్షణ):



బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం మంత్రివర్గ హోదాతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావుని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రాష్ట్ర బీసీ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, రాకేష్ పటేల్, నరేందర్ రెడ్డి, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ బీసీ సమాజానికి దశాబ్దాలుగా అండగా నిలిచిన హనుమంత రావు అనుభవం, పోరాటం ఈ కొత్త బాధ్యతలో బీసీల అభివృద్ధికి మరింత ఊతమివ్వాలని ఆకాంక్షిస్తున్నాం. ఆయన సేవలు, సలహాలు తెలంగాణ బీసీల ఆత్మగౌరవాన్ని, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

## నిజాంబాద్ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం భూములు సర్వే పూర్తి



నిజాంబాద్/మే 14/(జనసంఘర్షణ)
నిజామాబాద్‌లోని నీళ్ల కంటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన మూడు ఎకరాల తొమ్మిది గుంటలు భూమిని అధికారులు సర్వే చేశారు. శుక్రవారం అధికారం సర్వే చేసి హద్దులు నిర్మించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్, వి. విజయ రామారావు, పర్య వేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ సర్వే లో జిల్లా ఏడీఎస్ఎల్ఆర్ అధికారులు డిజిటల్, సర్వేయర్లు దేవదాయ శాఖ సర్వేయర్ పాల్గొన్నారు.

## బోధన్ కోర్టు సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని రిమాండ్ తరలింపు



బోధన్/మే 14/(జన సంఘర్షణ)
బోధన్ కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బందిపై దాడి కలకలం లేపింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వాహనం పక్కకు తీయాలని చెప్పిన కోర్ట్ సిబ్బందిపై నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని మెజిస్ట్రేట్ సాయి శివ ఎదుట హాజరు పరిచారు. అనంతరం రిమాండ్ కు తరలించినట్టు సీఐ వెంకట నారాయణ తెలిపారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన బండి రమేష్



హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 14 (జన సంఘర్షణ):
టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా పార్టీ తరపున సపోర్ట్ చేసినందుకు రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ద్వారా కమ్మ కులంలోని పేదవారికి సహాయ సహకారాలు అందించి రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని మహేష్ కుమార్ రమేష్‌కి సూచించారు.

## తుమ్మలది సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం : శ్రీనివాస్ బాబు

**మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్లు**

**తుమ్మల రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక శుభాకాంక్షలు**



**కూకట్పల్లి:**
నిరుపేదల కోసం, నిరు పేద రైతుల అభ్యున్నతికి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్ల పూర్తి చేసుకోవడం హర్షనీయమని వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు అన్నారు. గురువారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తన రాజకీయ ప్రస్థానం అంతా రైతుల అభ్యున్నతికి, నిరుపేదల సంక్షేమం కోసమే సాగుతుందన్నారు. తన కలల మానస పుత్రిక సీతారామ ప్రాజెక్టు కోసం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో కొన్ని లక్షల ఏకరాల భూమి సస్యాశామలం అవుతుందని, రైతు ఆనందమే దేశానికి ఆయుష్షు అని నమ్మే నిజమైన ప్రజా నాయకుడు తుమ్మల నాగేశ్వర్ రావు అనడంలో సందేహం లేదన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో నిరుపేదల ఆకలి తీర్చడం కోసం, రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం గా ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణా రాజకీయాల్లో ఆయనది తనదైన ప్రత్యేక ముద్ర కనిపిస్తుందన్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారని,మరెన్నో పదవులకు వన్నే తెచ్చారన్నారు. కేవలం ఖమ్మం జిల్లాకే కాకుండా రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా 40 ఏళ్ల మైలు ని చేరుకోవడం ఆయన నిస్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు.

## జాంబాగ్లో బ్రహ్మ కుమారి ఆశ్రమ భూమి పూజ



**హైదరాబాద్ :**
జాంబాగ్ డివిజన్ పరిధిలోని మొజాంజాహీ మార్కెట్ ప్రాంతంలో బ్రహ్మ కుమారి ఆశ్రమ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, బీజేవైఎం నాయకుడు లడ్డు యాదవ్ పాల్గొన్నారు.కార్యక్రమానికి విశ్రాంత న్యాయమూర్తి శ్రీ ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే రాజయోగిని బీకే కుల్దీప్ దిదీ, రాజయోగిని బీకే హేమలత దిదీ జీతో పాటు పలువురు బ్రహ్మ కుమారి సోదరీమణులు, సోదరులు హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్మాణం ద్వారా ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందడంతో పాటు ప్రజలకు శాంతి, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దిగ్వాల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**బైకర్ అక్కడికక్కడే మృతి**



**జహీరాబాద్**
వివాహ వేడుక ముగించుకుని తిరిగి వెళు ఒడగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. కోహిర్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు చెందిన సయ్యద్ సర్దార్ (30), తన భార్య సబిహా మరియు కుమారులతో కలిసి నాలుగు రోజుల క్రితం హైదరాబాద్లోని బంధువుల వివాహానికి వెళ్లారు. ఈ నెల 13న రిసెప్షన్ ముగిసిన తర్వాత వారు తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు.భార్య, పిల్లలు కారులో ప్రయాణించగా, సయ్యద్ సర్దార్ తన బైక్ (ఖూా 32 నూ 0274)పై ఒంటరిగా బయలుదేరారు. గురువారం ఉదయం 5:40 గంటల సమయంలో జాతీయ రహదారి 65పై దిగ్వాల్ గ్రామ శివారులోని పిరమిడ్ కంపెనీ ఎదురుగా ప్రయాణిస్తుండగా, గుర్తు తెలియని వాహనం ఆయన బైక్ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సయ్యద్ సర్దార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుడి భార్య సబిహా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మత సామరస్యంతోనే బక్రీద్ జరుపుకోవాలి

**ఎస్ఐ క్రాంతి పాటిల్**

**జహీరాబాద్ :**
రాబోయే బక్రీద్ పండుగను మత సామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఝూరాసంగం ఎస్ఐ క్రాంతి పాటిల్ సూచించారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణపై ఝూరాసంగం పోలీస్ స్టేషన్లో ఆయన ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, గోరక్షకులు పాల్గొని శాంతిభద్రతల పరిరక్షణపై చర్చించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్ఐ కోరారు. అందరూ కలిసికట్టుగా సోదరభావంతో పండుగను జరుపుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభ్యున్నతికి కట్టుబడి ఉంది

**-రజక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్గా డా. దాసరి రాజు అజయ్ కుమార్ బాధ్యతల స్వీకారం**



**కూకట్ పల్లి :**
అభినందనలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ డిఎస్ఎస్ భవన్లో తెలంగాణ రాష్ట్ర రజక కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్గా డా. దాసరి రాజు అజయ్ కుమార్ గురువారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ పాల్గొని డా. దాసరి రాజు అజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రజకుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రజక వృత్తిని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 119 నియోజకవర్గాల్లో ఆధునాతన మోడర్న్ డ్రై క్లీనింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామని, త్వరలో ప్రతి నియోజకవర్గానికి ఒక మోడర్న్ దోభిఘాట్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. రజక సమాజానికి విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాలు మరింత మెరుగుపడేలా ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. డా. దాసరి రాజు అజయ్ కుమార్ నాయకత్వంలో రజక కో–ఆపరేటివ్ కార్పొరేషన్ మరింత బలోపేతం అవుతూ, రజకుల సంక్షేమానికి కొత్త దిశగా ముందుకు సాగుతుందని పలువురు నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్న పాలకులు

**పేదలు తప్పు చేస్తే ఎన్కౌంటర్లు,పెద్దలకు నోటీసులతో సరి**

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కు రాజకీయాలు**

**రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**




**హనుమకొండ :**
చట్టాలను పాలకులు చుట్టాలుగా మార్చుకుంటూ పేదలపై ప్రతాపం చూపుతున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ మండల శాఖ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ శిబిరం గురువారం ప్రారంభం అయింది. మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు తప్పు చేస్తే ఎన్ కౌంటర్ లు చేసే ప్రభుత్వాలు పెద్దలకు మాత్రం నోటీసులతో సరి పెడుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ విషయములో ఇదే జరుగుతున్నదని అన్నారు.ఆ కేసు విషయములో సిట్ వేయడమే ఇందుకు నిదర్శనం అని, అదే సామాన్యుడి విషయములో ఇది జరుగుతుందా అని ప్రశ్నించారు.బండీ భగీరథ్ ను రాష్ట్ర ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. బండి భగీరథ్ పై తక్షణమే విచారణ చేపట్టి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నానని గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోడీ, నేడు ప్రజలకు బంగారం కొనొద్దు, పెట్రోల్ డీజిల్ వాడకం తక్కువ చేయాలి, విదేశీ ప్రయాణాలు తగ్గించాలనే నీతి సూక్తులు వల్లే వేస్తు, తమ 12 సంవత్సరాల పాలన వైఫల్యాలను, దివాళ కోరు విధానాలను కప్పిపుచ్చుకోవడానికి నాటకాలు మొదలుపెట్టాడని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సంక్షోభం నెలకొన్నప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా కోటీశ్వరులపై రెండు నుంచి ఐదు శాతం పన్నులు వేయాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నా పట్టించుకోకుండా కార్పొరేట్లతో కుమ్మక్కై ఆర్థిక వ్యవస్థను దిగజార్చుతూ డీజిల్, పెట్రోల్ ఇతర వస్తువుల ధరలు భారీగా పెంచడానికి కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుయుక్తులను తిప్పి కొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. అనునిత్యం పేదల కోసం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ శిక్షణా తరగతులలో హనుమకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్, ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు



**కోహెడ**
:తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోహెడ మండల కేంద్రంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న నాయకులు, చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మున్నూరు కాపుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీరామ్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి నాయకత్వంలో కార్పొరేషన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోహెడ మండల సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, మంద కిష్టయ్య, ముంజ శ్రీనివాస్, వేల్పుల శంకర్, మహేష్, చేపూరి సత్యనారాయణ, చిట్యాల రాయమల్లు, చేపూరి ముత్యం, మార్గం అజయ్ మరియు ఇతర ముఖ్య

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
14 మే 2026

# పోక్సో కేసులో నిందితుడిపై చర్యలు తీసుకోవాలి: ఉప్పల్ సిపిఎం నిరసన



**ఉప్పల్ :**
మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన పోక్సో కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ సిపిఎం కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, కేసులో నిందితుడిగా పేర్కొంటున్న బండి భగీరథ్ను వెంటనే అరెస్టు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేసుపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్పై కూడా సిపిఎం నాయకులు రాజకీయ విమర్శలు చేస్తూ, బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె. వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు భీష్మాచారి, శేషు, పద్మ, ఎండి గౌస్తో పాటు పార్టీ నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, రవీందర్, రవి, రాందాస్, మణికుమార్, ప్రభాకర్, నవీన్ కుమార్, సాయిరాం, అరుణ్, సాయి ప్రీతం, శివ, శశి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కూతురి పెళ్లికి ఆర్థిక సహాయం

**రామగుండం,మే 14 :**



చిన్నతనంలో ఆటపాటలతో ఉల్లాసంగా చదువును కొనసా గించి,ఉద్యోగాలలో చేరి విధులు నిర్వహిస్తున్న సమయంలో విధి వక్రీకరించడం తో ముగ్గురు ఆడపిల్లలు గల ఆ తండ్రీ విగతజీవిగా మారిన క్రమం లో ఆ కుటుంబ కలలు కనుమ రుగైనాయి. ఇంటిపెద్ద కనుమరు గు కావడంతో ఇంటి బాధ్యతను తన భుజాన వేసుకుని ముగ్గురు ఆడపిల్లలను చదివించిన ఆ ఇంటి ఇల్లాలు. గోదావరిఖని తిలక్ నగర్ లో నివాసముండే సానం రాజమౌళి అనారోగ్య కారణాల వలన చనిపోయాడు. అతనికి ముగ్గురు అమ్మాయిలు. అందులో ఒక అమ్మాయికి పెళ్లి సంబంధం కుదరటంతో వారి కుటుంబం చాలా పేదరికంలో ఉన్నందున బాల్య మిత్రులంతా స్పందించారు. పదవ తరగతి వరకు 8 ఇంక్లైన్ కాలనీ సింగరేణి స్కూల్ లో చదివిన 1985-86 బ్యాచ్ సంబంధించిన మిత్రులందరు కలిసి సానం రాజమౌళి అమ్మాయి పెళ్లి కి 66500/-ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పోతరాజు, రవి,అన్వర్, శ్రీధర్,యాదగిరి, నారాయణ,సత్యనారాయణ,వెంకట్ రెడ్డి,సలీం, సుదర్శన్, మోహన్, ఎ.తిరుపతి,రామలక్ష్మి, పద్మ, ఎ.రాజయ్య, కె.రాజయ్య, కోటేష్,స్వర్ణ, సంగీత,కుసుమ తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

**దౌల్తాబాద్ మే 14 :**



దౌల్తాబాద్ మండల కేంద్ర పరిధిలోని వీఆర్ఆర్ గార్డెన్లో జరిగిన వివాహ వేడుకకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజిరెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన, వధూవరులకు శు భాకాంక్షలు తెలియజేసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సమాజంలో కుటుంబ బంధాలు మరింత బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాల శ్రీనివాసరావు,టీపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, దౌల్తాబాద్ ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు, ఏఎంసి డైరెక్టర్ అన్నారెడ్డి గారి సంపత్ రెడ్డి, రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్, పులిమామిడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ జర్నలిస్టు నాయిని రాజగోపాల్, సీనియర్ జర్నలిస్టు అబ్బ గౌని భాస్కర్ గౌడ్, దుబ్బాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ బాల్ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రైతన్న, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం





**బోనాలు, పోతురాజుల విన్యాసాల నడుమ అమ్మవారి ఊరేగింపు**

**జహీరాబాద్ :**
జహీరాబాద్ పట్టణంలోని న్యూ మహేంద్ర రెసిడెన్సీ కాలనీలో శ్రీ శ్రీ పోచమ్మ, నాగుల దేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. మంగళవారం ప్రారంభమైన త్రిదిన దీక్షా కార్యక్రమాలు గురువారం విగ్రహ ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి మరియు అన్నదానంతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల తొలి రోజున గణపతి పూజ, అఖండ దీపారాధన, గోపూజతో పాటు వాస్తు, నవగ్రహ, గణపతి హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, రెండవ రోజున దేవతా మూర్తులకు మహాస్నపనం, నేత్రోన్మీలనం మరియు వివిధ అధివాస పూజలు వైదిక సంప్రదాయాల ప్రకారం జరిగాయి. ప్రధాన ఘట్టమైన గురువారం తెల్లవారుజామున వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, రేవతి నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తంలో యంత్ర స్థాపన, విగ్రహ మరియు శిఖర ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాలను పూర్తి చేశారు. అనంతరం భక్తులు సమర్పించిన బోనాలు, పోతురాజుల విన్యాసాల నడుమ అమ్మవారి ఊరేగింపు వైభవంగా సాగింది. డప్పు చప్పుళ్లు, ఆధ్యాత్మిక నినాదాలతో కాలనీ అంతా భక్తిమయ వాతావరణంతో మార్మోగింది. ముగింపుగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు, జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, నాయకులు భారీగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# బాలికపై అత్యాచార కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి: సిపిఎం డిమాండ్

**కీసర :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర మండలం జన్నారం కాలనీ--రాంపల్లి దాయర ప్రాంతంలో బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కళ్లకు గంతలు కట్టుకొని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ, బాలికపై అత్యాచార ఘటనకు సంబంధించి పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేసు దర్యాప్తును పారదర్శకంగా నిర్వహించి, బాధిత కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరి



అవలంబించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ సంఘాల నాయకులు సిరివెర్ సుదర్శన్, కల్వల శ్రీనివాస్, లింగయ్య, సత్తయ్య, చందులాల్, అంజయ్య, కనకయ్య, మహిళా సంఘం నాయకురాలు నీరుకొండ మాధవి, ఇగురపు తార, బండి కలమ్మ, పుష్పలత, సుశీల, జి. మంజులాభాయి, రుక్కమ్మ, పోచమ్మ, జయమ్మ, విజయమేరి, చంద్రకళ, జ్యోతి, నలిని, శ్రీలేఖ, వాణి,



స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో రూ.27 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాలి

**- కమీషనర్ను కలిసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజ్గిరి కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్, బీరప్పగడ్డ, రామాంతపూర్, హబ్సిగూడ, చిలకనగర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో రూ.27 కోట్లతో గ్రేవ్ యార్డ్ అభివృద్ధి పనులు, స్టోమ్ వాటర్ డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా



ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా వర్షాకాలం లోపు డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో రఫీక్, ఉపేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co